


# కొత్తపాళీ పాతకథ

-డాక్టర్ టి విమల

## అపర్ణ

ఒక మేజర్ ఆపరేషనూ, రెండు మైనర్ ఆపరేషన్సూ పూర్తి అయేసరికి మధ్యాహ్నం రెండు గంట లైంది. గబ గబ చేతులు వాష్ చేసుకొని డ్రెస్ మార్చుకొని, పోస్టు ఆపరేటివ్ వార్డులోకి వెళ్ళి, ఆపరేట్ చేసిన పేషంట్స్ గురించి నా అసిస్టెంట్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, బయటికి వచ్చి కార్లో కూర్చునేసరికి టైము సరిగ్గా రెండున్నర.

భోజనం ముగించుకునేసరికి మూడూ ఇరవై.

అసలీ మధ్య కాలంలో మూడు గంటల లోపు భోజనం చెయ్యడానికే వీలుపడడం లేదు.

ఏమిటో- లైఫ్ బోర్ కొట్టేస్తూంది.

అందులోనూ ఈ వారం రోజుల నుండీ సారథి కూడా తోడు లేకపోవటంతో అసలు టైమే పాస్ కావటం లేదు.

సారథి- నా హజ్బెండ్.

బొంబాయిలో మెడికల్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళి, వారం రోజు లవుతూంది.

ఈ రోజో, రేపో రావచ్చు.

ఈ రోజే వచ్చేస్తే ఎంత బాగుండును!

ఏమిటో- నే ననుకున్నవన్నీ నా జీవితంలో జరిగి పోతున్నాయి. ఇది మాత్రం ఎందుకు జరగకూడదు?

అవును. జరుగుతుంది.

నే ననుకున్నట్లే- శ్రీవారు- ఈ రోజే వచ్చేస్తారు.

అబ్బ! ఎంత తియ్యటి ఊహ!

ఆ మాట తలుచుకుంటేనే ఒళ్ళు పులకరిస్తూంది! మరి ఇక శ్రీవారే వచ్చేస్తే? అబ్బ! ఇంకెంత పులకింత.

అందులోనూ క్రితం రాత్రి నాకో అందమైన కల వచ్చింది.

అబ్బ! ఎంత చక్కటి కల అది!

ఆ కలలో-

వెన్నెల. తెల్లని మల్లె పూవు లాంటి వెన్నెల.

ఆ వెన్నెలలో నేనూ, శ్రీవారూ డాబా మీద. నేనూ, శ్రీవారూ పక్క పక్కనే—ఒకరి ఒళ్ళు మరొకరికి రాసుకుంటూ—

నా ఒంటిమీద తెల్లని చీర—అస్తవ్యస్తంగా. నా తలలోని మల్లెలు వెదజల్లే మత్తు సువాసనలు ఇద్దరినీ ఉక్కిరి బిక్కిరి చేసేస్తూ—

చల్లని పిల్లగాలి—కోర్కెల్ని రేకెత్తించే పిల్లగాలి. పక్కనే శ్రీవారు. ఆచ్ఛాదనలేని విశాలమైన ఛాతీ. నా వైపు కోరిక నిండిన కళ్ళతో చూస్తూ—

నాలోనూ కోర్కెలు, ఉక్కిరి బిక్కిరి చేసేస్తూ, తొందర తొందర పెట్టేస్తూ—

అంతే!

ఆగలేక, ఉద్వేగాన్ని ఆపుకోలేక శ్రీవార్ని ఇంకా గట్టిగా కౌగిలించుకొని—

అబ్బ!

మరి ఆ కల—అలాగే...అలాగే కరిగిపోయింది. కలలాగే మిగిలిపోయింది. తీపి గుర్తుగా జ్ఞాపకానికి

వస్తూంది. జ్ఞాపకానికి వచ్చి నప్పుడెల్లా నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేస్తూంది.

ఎరి ఆ కల నెరవేరాలంటే, నా కోర్కె తీరాలంటే ఈ రోజు సారథి రావాలి.

వస్తాడు. తప్పకుండా వచ్చేస్తాడు. నన్ను తన బిగి కౌగిలిలో బంధించి, ఉక్కిరి బిక్కిరి చేసేస్తాడు.

ఆలోచనలు మనసును ఆరాట పెట్టేస్తూంటే సోఫాలో అలాగే రిలాక్సవుతూ ఉంటే—

కాలింగ్ బజర్ మ్రోత!

నా చెవుల్లో గింగురు మంటూ, గదిలో ప్రతి ధ్వనిస్తూ, నా గుండె గదిలో నా ఆలోచనలకు వంత పాడుతూ, నా కోర్కెలకు ఆజ్యం పోస్తూ—

ఆలోచనల దారం తెగిపోయింది.

మళ్ళీ మరోసారి—కాలింగ్ బజర్ మ్రోత!

లేచి నిలబడ్డాను.

ఎవరై ఉంటారు?

శ్రీవారా? నిజంగా శ్రీవారే అయితే—

ఆ ఆలోచన రాగానే నా అడుగులు—నాదస్వరం వినిపించిన నాగులా—వడి వడిగా—కోటి కోర్కెలు బుస కొడుతూ—వెళ్ళి, తలుపులు తెరిచాను.

అబ్బ! ఎంత ఆనందం!...

నాలో పురి విప్పిన మయూరి నాట్యం!

ఎదురుగా శ్రీవారు! చిరు నవ్వులు చిందిస్తూ, కొంటె చూపుల్లో కోర్కెల్ని రేకెత్తిస్తూ.

నా ఆనందాన్ని ఆపుకోలేక వెళ్ళి, అమాంతం శ్రీవార్ని కౌగిలించుకొని, ముద్దులతో శ్రీవారి మేనంతా తడిపేయాలనుకొని—

ముందుకు అడుగు పెట్టేటంతలో—

శ్రీవారి వెనకాల ఎవరో వ్యక్తి.

స్థాణువులా నిలబడిపోయి, ఆ వ్యక్తిని మరోసారి పరికించి చూశాను.

ఎవరు చెప్మా? ఎక్కడో చూసినట్లుంది.

ఎక్కడ? ఎక్కడ?

నా మెదడులో జ్ఞాపకాల పుటలు రెప రెపా కొట్టుకొంటున్నాయి.

ఆ ఇప్పుడు గుర్తు వస్తూంది-ఆ వ్యక్తి—అ—అతడే.

అతడు రాజేష్.

నిజంగా అతగాడు రాజేషేనా?

లేక—లేక—నేను పొరబడ్డానా?

సందేహం నివృత్తి చేసుకోవడానికి మరోసారి చూశాను.

సందేహం లేదు. అతగాడు రాజేషే. నూటికి నూర్రుపాళ్ళూ అతగాడు రాజేషే. నాకు తెలిసిన రాజేషే.

అయినా. రాజేషే ఎందుకు వచ్చాడు? అందు లోనూ శ్రీవారితో కలిసి?

అసలింతకూ శ్రీవారికీ, రాజేష్‌కూ ఎలా పరిచయం? ఎక్కడ పరిచయం? ఎటువంటి పరిచయం?

"వాట్ డియర్! ఏమిటలా బొమ్మలా నిలబడి పోయావ్? ఏమిటీ అనుకోకుండా, టెలిగ్రామ్ అయినా ఇవ్వకుండా, ఇంత అనెక్స్‌పెక్టెడ్‌గా వచ్చేశా ననా? లేక ఎవరో కొత్త ముఖాన్ని వెంటేసుకుని వచ్చాననా? ఓ..సారీ! పీజ్లీ-ఐ షివ్— నా ఫ్రెండిని నీకు పరిచయమే చెయ్యలేదు కదూ! మీట్ మై ఫ్రెండ్-ప్రొఫెసర్ రాజేష్! లివర్ పూల్ యూనివర్శిటీలో జాబ్ చేస్తున్నాడు. కాన్ఫరెన్స్‌కు వస్తే ఇలా లాక్కొచ్చేశాను. ఒరేయ్ రాజేష్! ఏమిట్రా అలా చూస్తున్నావ్? షి ఈజ్ మై మిసెస్ ర. పేరు అపర్ణ" అంటూ శ్రీవారు గబ గబా గుక్క తిప్పుకోకుండా నాకు రాజేష్‌నూ, రాజేష్‌కు నన్నూ పరిచయాలు చేసేస్తూంటే—

నా బుర్ర ఆలోచనలతో వేడెక్కిపోతున్నా, ఫార్మాలిటీస్ గుర్తు వచ్చి, గుబుక్కున రెండు చేతులూ కలిపి—

"నమస్కారం" అన్నాను.

రాజేష్ కూడా ప్రతి నమస్కారం చేశాడు.

మళ్ళీ నా బుర్రలో ఆలోచనలు.

రాజేష్...రాజేష్. ఎంత మరిచిపోదామన్నా మరిచి పోలేని కాలేజీ సంఘటనలు. ఆ జీవితం. అబ్బ! మళ్ళీ గుర్తు వస్తూంది.

"ఏమిట్రోయ్! మళ్ళీ ఆలోచనల్లో పడిపోయావు! తీరుబడిగా ఆలోచించుకొందువుగాని. కాస్త దారి తొలిగితే మేం లోపలికి వస్తాం" అంటున్న శ్రీవారి మాటలకు—

ఈ లోకంలోకి వచ్చి, నా అవివేకానికి నాలో నేనే సిగ్గు పడిపోయి—

"రండి రండి" అంటూ, దారికి అడ్డు తొలి గాను.

శ్రీవారూ, ఆ వెనకే రాజేష్ లోపలికి వచ్చారు.

రాజేష్ లోపలికి వస్తూంటే అతగాడి ముఖం లోకి—శ్రీవారు గమనించకుండా—చూశాను, భయం భయంగా.

నా భయాన్ని పసిగట్టినట్లు ఉన్నాడు రాజేష్. అదో మాదిరిగా కోరిక నిండిన కళ్ళతో నా కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూస్తూంటే— నా గుండె జల్లుమంది.

నా ఒళ్ళు జల్లుమంది.

నా గుండె కొట్టుకోవడం ఆగిపోయినట్లూ, ఎవ్వరో అగాథంలోకి తోసేస్తున్నట్లూ తూలిపడ బోయి, ఆ వెంటనే తమాయించుకొని—

నేనూ ఏమీ ఎరగనట్లూ, నాకేమీ జరగనట్లూ లోపలికి నడిచాను.

* * * *

ఆ పగలంతా నాకు టైము ఎలా గడిచిందో తెలియదు.

పని మనిషికీ, వంట మనిషికీ పనులు పురమాయిస్తూ, డిన్నర్‌కు ఏర్పాట్లు చేస్తున్నా నన్నమాటే కాని—

ఎందుకో నా మనసు నా మనసులో లేదు.

ఆ రాత్రి—

డిన్నర్ టేబిల్ దగ్గర—

నేనూ, శ్రీవారూ, రాజేష్.

శ్రీవారు కాన్ఫరెన్స్ విషయాలు చెపుతున్నారు చాలా హుషారుగా. నా గురించి కానీ, రాజేష్ గురించి కానీ పట్టించుకోవడం లేదు.

నేను మాత్రం శ్రీవారు చెపుతున్న విషయాలు చెవులతో వింటూనే, కళ్ళతో రాజేష్‌ను పరిశీలిస్తున్నాను.

రాజేష్ కూడా నా కళ్ళలోకి అప్పుడప్పుడూ చూస్తున్నాడు. అలా అతగాడు చూసినప్పుడల్లా నాలో భయం.

మా ఇద్దర్నీ—అంటే నన్నూ, రాజేష్‌నూ—మా ఇద్దరిలో (నాలో చెలరేగుతున్నట్లు రాజేష్‌లోనూ చెలరేగుతున్నాయా?) చెలరేగుతున్న తుఫానులనూ శ్రీవారు గమనించడం లేదు.

జోక్స్ తోటీ, నవ్వుల తోటీ ఎలాగో ఎలాగో డైనింగ్ ముగించి, లేస్తూంటే—

"ఎలా ఉందోయ్ నా శ్రీమతి వంట?" అని శ్రీవారు అడుగుతూంటే—

"అద్భుతం!" అంటూ నా కళ్ళలోకి చూసి, కొంటెగా నవ్వాడు రాజేష్.

ఏమిటీ అద్భుతం!

నా వంటా? అజంతా శిల్ప సుందరిలాంటి నా అవయవ నిర్మాణమా? కలువల్లాంటి నా కళ్ళా?...

ఒక్కసారిగా నా ఒళ్ళు జలదరించింది.

ఒంటిమీద తేళ్ళూ, జెర్రులూ పాకినట్లు అయింది.

అయినా ఫార్మాలిటీ కోసం—

"థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్" అన్నాను, తెచ్చి పెట్టుకున్న నవ్వు పక్కవారికి ఎబ్బెట్టుగా కనుస్తున్నా.

ఈ సభ్యతా ప్రపంచంలో ఇష్టమున్నా, లేక పోయినా కొన్ని ఫార్మాలిటీస్ మాత్రం పాటించ వలసిందే.

తప్పదు మరి.

• • •



## సారీ, సర్!

మేనేజరు ఒక రోజున రావలసిన టైం కన్న ముందుగా ఆఫీసుకు వచ్చాడు. తన గదిలో అడుగు పెట్టేసరికి, తన పి. ఎ. టైపిస్టు గరల్‌ను కావిలించుకుని ముద్దు పెట్టుకుంటు న్నాడు. మేనేజరును చూచి ఇద్దరూ భయంతో విడిపోయారు.

మేనేజరు: ఆఫీసు ఇందుకేనా నీకు జీతం ఇచ్చేది? పోషించేది?

పి. ఎ: సారీ, సర్! ఈ బిల్లు నా స్వంతం. ఆఫీసు ఖర్చులో రాయను.




ఆ రాత్రి.

శ్రీవారూ, రాజేష్ ఒక గదిలో—జంటగా, నేను ఆ పక్కనే మరొకగదిలకి ఒంటరిగా—ఎంతకూ నిద్ర పట్టడం లేదు నాకు.

పక్క గదిలో రాజేష్ కబుర్లూ, శ్రీవారి పక పకలూ ఏమిటో ఎంతకూ తెగటం లేదు.

నాలో ఆరాటం, భయం, మరొక పక్క దుఃఖం.

వాళ్ళు మాట్లాడుకునే మాటల్ని వినాలని ఎంతగానో ప్రయత్నించాను.

కాని, ఫలితం శూన్యం.

అస్పష్టంగా వినిపిస్తున్న మాటలు.

వాళ్ళిద్దరూ ఏం మాట్లాడుకుంటున్నారు? రాజేష్ ఏమిటో తెగ మాట్లాడేస్తున్నాడు.

కొంపతీసి నా గురించి కాదుగదా?..

అయినా నా గురించి రాజేష్ ఏం చెబుతాడు? ఉన్నది ఉన్నట్లుగా చెబుతాడా? లేక ఉన్నదానికి ఈస్ట్‌మన్ కలర్ జత చేరుస్తాడా? అలా జత చేస్తే? శ్రీవారు నమ్మేస్తే? నిజంగా శ్రీవారు నమ్మేస్తారా? నా మీద ప్రేమ లేదా? నమ్మకం లేదా?

ఒక వేళ నిజంగా నమ్మేస్తే—

ఏమవుతుంది?

ఏం జరుగుతుంది?

అమ్మో! కొంప కూలిపోదూ? కొంప అంటుకు పోవూ?

నా కొంప విలువునా కూలిపోతుంది.

నా కొంప విలువునా అంటుకుపోతుంది.

బంగారం లాంటి సంసారం బుగ్గిపాలై పోతుంది. ఇంటి గుట్టు రచ్చకెక్కుతుంది. బ్రతుకు బజారు పాలై పోతుంది. రచ్చ కెక్కిన ఆడదాని బ్రతుకు ఏమవుతుంది? బజారు పాలైన ఆడదాని బ్రతుకు ఏమవుతుంది? లోకం నన్ను గురించి ఏమనుకుంటుంది? కోడై కూస్తుంది.

చెడిపోయిన ఆడది—అంటుంది.

అవునా? అలాగే అంటుంది. నిజం.

అయితే నిజంగా ఆ ఆలోచనే భయంగా ఉంది. అటువంటి బ్రతుకు నాకు వద్దు, భగవాన్, నాకు వద్దు.

నేను చెడిపోలేదు. ఆ విషయం నాకు తెలుసు.

పైన ఉన్న భగవంతుడికి తెలుసు.

కాని, నా భర్త కెలా తెలుస్తుంది?

అయినా నేను చెడిపోనప్పుడు నే నెందుకు భయపడాలి? రాజేష్ నా గురించి గిట్టక ఏవేవో కల్లబొల్లి కబుర్లు చెప్పినంత మాత్రాన అవి నిజమని నా భర్త నమ్ముతాడా? నా భర్తకు ఆ మాత్రం ఆలోచనా జ్ఞానం ఉండదా? నిజ మెంతో, అబద్ధ మెంతో బేరీజు వేసుకునే వివేకం లేదా! గుడ్డిగా ఎదుటి వ్యక్తి చెప్పిన మాటల్ని నమ్మేస్తాడా?

ఏమో?

ఎవరు చెప్పగలరు?

ఈ లోకానికి చెవులే కాని, కళ్ళు లేవు.

న్యాయానికి కళ్ళు లేవు. చెవులే ఉన్నాయి.

చెవులతో విన్నదానికే తీర్పు జరుగుతుందా?

అవును. అంతే. విన్నదే నమ్మినదే తీర్పు.

అంతేనా? అంతేనా?

ఒక్కసారిగా నా ఒళ్ళు జలదరించింది.

నన్నెంతగానో ప్రేమించి, ఆరాధించి, అభిమానించే శ్రీవారు నన్నవమానించి, నాతో కాపురం చెయ్యడం ఇష్టంలేక కోర్టుకెక్కి విడాకుల కోసం డిమాండు చేస్తూ, సాక్ష్యాలూ, ఆధారాలూ కోర్టులో ప్రవేశపెడ్తే?

అప్పుడు నా బ్రతు కేమై పోతుంది?

అసలు అంతదాకా పోతాడా?

లేక — కేవలం రాజేష్ మాటల్ని మాత్రమే నమ్మి, నన్ను ఇంట్లోంచి పొమ్మంటే—

అప్పుడేం చెయ్యాలి నేను?

అటు పుట్టింటికి పోలేక, ఇటు ఒంటరిగానూ బ్రతకలేక, ఏ నుయ్యో, గొయ్యో చూసుకోవాలి.

అంతే! అంతే!

అంతే అవుతుంది చివరికి నా బ్రతుకు.

హే భగవాన్! నా జీవితంతో ఇంత ఘోరంగా ఎందుకు ఆడుకుంటున్నావయ్యా? నా జీవితాన్ని నాశనం చేస్తావా? నా పండంటి కాపురంలో నిప్పులు పోస్తావా? నిప్పులు పోసి నా సంసారం తగలబడి పోతూంటే వినోదం చూస్తావా? చెప్పు, భగవాన్! చెప్పు! ఇది న్యాయమేనా? —చెప్పు, భగవాన్!...

ఇంతకూ ఇలా జరుగుతుందా?

లేక ఇదంతా నా భ్రమేనా?

ఇది కేవలం నా భయం పల్లకలుగుతున్న ఆలోచనల పరంపరలేనా? లేక నిజంగానే జరిగి తీరుతుందా?

నో...నో!

అలా జరగదు. అలా జరగటానికి వీలులేదు. జరగదు కాక జరగదు.

మళ్ళీ నా చెవులు పక్క గది వైపు రిక్కించాను, నా ఆలోచనలకు తాత్కాలికంగా సమాధులు కట్టి.

ఇంకా శ్రీవారు, రాజేష్ మాట్లాడుతూనే ఉన్నారు.

ఇకయికలు, పకపకలు

మళ్ళీ నాలో ఆలోచనలు

రాజేష్ ఇంకా ఆ కాలేజీ డేస్‌లో ఉన్నట్లే ఉంటాడా?

అతడి ఆలోచనలు మారి ఉండవా?

ఆ రోజుల్లో ఉన్న ఆలోచనలూ, అలవాట్లూ, ఆ అల్లరీ, ఆ మనస్తత్వమూ ఇంకా అలాగే ఉండి ఉంటాయా?

ఇంత చదువూ చదివి ఎంత మాత్రమూ మారి ఉండదా?

ఏమో?

ఏమవుతుందో చెప్పలేని ఆందోళన.

భయం... భయం

బ్రతుకు భయం.

ఏమవుతుంది?

రాజేష్ శ్రీవారికి ఏం చెప్పాడు?

శ్రీవారు నన్నేం చేస్తాడు?

అంతా అయోమయం.

భయం... భయం.

# రాజేష్

చాలాకాలం తరవాత సారథి కాన్ఫరెన్సులో కనుపించినప్పుడు నా సంతోషం వర్ణనాతీత మనే చెప్పాలి.

ఎన్ని కబుర్లు!

ఎన్ని ముచ్చట్లు!

"రాజేష్! మా ఇంటికి రావోయ్ రెండ్రోజులు ఉందువు గాని. నా పెళ్ళికి ఎలాగూ రాలేదు కదా?" అని సారథి అడిగినప్పుడు —

కాదనలేక పోయాను నేను.

అందుకు కారణం కూడా ఉంది.

ఎప్పుడో లివర్‌పూల్ యూనివర్శిటీలో చదివిన రోజుల్లో — ఆ అయిదు సంవత్సరాలూ ఇద్దరం ఒకే అవెన్యూలో ఉండేవాళ్ళం. ఎంతో అన్యోన్యంగా ఉండేవాళ్ళం. ఎంత బాగుండేవి ఆ రోజులు!

ఆ తరవాత చదువు ముగించుకొని సారథి ఇండియా రావడమూ, నే నక్కడే ఒక అమెరికన్ యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకోవడమూ, అక్కడే సెటిల్ కావడమూ, ఆ తరవాత నా పేరెంట్సు చనిపోవడమూ, తద్వారా నాకిక ఇండియా రావలసిన పనే లేకపోవడమూ —

ఒక దాని తరవాత ఒకటిగా జరిగిపోయాయి.

అటువంటిది మళ్ళీ ఇన్నాళ్ళకు నేను కాన్ఫరెన్సు నిమిత్తం ఇండియా రావడమూ, అక్కడ సారథి కలవడమూ—తన ఇంటికి రమ్మని ఆహ్వానించడమూ ఆ మిషతోనైనా ఇండియాలో నేను పుట్టి పెరిగిన దేశంలో కొన్ని రోజులు గడిపే అవకాశం రావడమూ నాకూ ఆనందంగానే ఉంది.



## మీసం అడ్డం

వాళ్ళిద్దరు కవలలు. ఒకే పోలికలో ఉంటారు. విజయ అందులో ఒకర్ని పెళ్ళి చేసుకుంది. అన్నదమ్ముల అనుబంధం గురించి తన స్నేహితురాలితో గొప్పగా చెప్తుంటుండగా స్నేహితురాలు అడిగింది: "రాత్రి పూట, చీకట్లో పొరపాటున మీ మరిదిగారు నీ గదిలోకి వచ్చాడనుకో. తేడా ఎట్లా తెలుస్తుంది?"

విజయ నవ్వి — "మా మరిదికి మీసాలున్నాయి" అంది.

అందుకే సారథి అడగగానే అంగీకరించాను.

నేను ఇండియాలో ఏ హోటల్లోనో గడపకుండా ఒక స్నేహితుడి ఇంట్లో గడపటం ఇంకా ఆనందంగా ఉంది నాకు.

అంతలో సారథి ఇంటి దగ్గర —

సారథి తన మిసెస్‌ను పరిచయం చేస్తున్నప్పుడు—

నా ఆనందం, నా సంతోషం, నా ఆశ్చర్యం ఏ భాషకూ అందని ఒక మధుర స్మృతి—

అంతే మరి —

ఎంత విచిత్రం!

సారథి లైఫ్ పార్ట్నర్— అపర్ణ!

నా టే వండర్!

అపర్ణ! అపర్ణ!

ఆ పేరు, ఆ రూపు నాలో కోటి వీణలు మీటుతున్నాయి. కోటి స్వరాలు పలికిస్తున్నాయి.

'అపర్ణా!

ఎంతకాలానికి కనుపించావ్!

నిన్ను మళ్ళీ ఒకసారి నిజంగా చూస్తాననీ, నీతో మాట్లాడతాననీ నే ననుకున్నానా?

నో...నో! అనుకోలేదు. కాని, అనుకోని సంఘటన లెన్నో నా జీవితంలో జరిగిపోతున్నాయి.

అవును, అపర్ణా! అవును నేనన్నది నిజం'

నా మనసు పురివిప్పి నాట్యం చేస్తోంది.

అపర్ణ స్మృతులు గతాన్ని తట్టి లేపాయి.

* * *

నే నప్పుడు తిరుపతి మెడికల్ కాలేజీలో చదువుతున్నాను.

అపర్ణ నా క్లాసుమేట్.

ఆమె అందం అందర్నీ ఉక్కిరి బిక్కిరి చేసేది.

అజంతా శిల్పసుందరిలాంటి అవయవ నిర్మాణం ఆమెది.

ఆ అందాన్ని చూసి, అనుభవపూర్వకంగా ఆనందించాలే కాని వర్ణించనలవి కానిది.

అందులోనూ నేను కవిని కాదు. కనీసం కవి హృదయమైనా నాలో లేదు.

ఆమె మా కాలేజీ బ్యూటీ.

అందుకే అందరి కళ్ళూ అపర్ణమీదే.

అందరితో బాటు—కాదు, కాదు — అందరి కంటే ఎక్కువగా నా కళ్ళు అపర్ణమీద.

అపర్ణతో మాటలు కలపాలనీ, స్నేహం పెంచుకోవాలనీ, అలా అలా దగ్గరై పోవాలనీ నేనెంతగానో ఆరాటపడేవాణ్ణి.

కాని, నాకా అవకాశం కలగలేదు.

కాదు, కాదు. అపర్ణే నాకా అవకాశాన్ని ఇవ్వలేదు.

పగలంతా అపర్ణ అందాన్ని తనివి తీరా చూసి ఆనందించడం, రాత్రంతా నిద్రపట్టక అపర్ణగురించి ఆలోచించడం.

ఎప్పుడైనా పొరపాటున నిద్రపట్టితే అపర్ణ గురించి అందమైన పంచరంగుల కలలు కనడం—

ఇది నా పరిస్థితి.

రోజారోజుకూ నాకు అపర్ణ మీద ఇష్టం అధికమవుతూందే కాని, తగ్గటం లేదు.

అపర్ణమీద నాకున్న ఇష్టం ఎటువంటిది?

ప్రేమా?

లేక కామమా?

లేక వయసులో ఉన్న యువతీ యువకుః మధ్య ఉండే ఆకర్షణా?

ఎటువంటిది?

అప్పట్లో ఎటూ తేల్చుకోలేని సందిగ్ధావస్థ నాది.

ఏది ఏమైనా—అపర్ణ స్నేహం, పొందు నాకు కావాలి.

అంతే!

ఇట్సాల్.

కాని, అదెలా సాధ్యపడుతుంది?

ఎలా? ఎలా?

ఆలోచించగా, ఆలోచించగా ఎంత మట్టిబుర్రకైనా ఏదో ఒక ఆలోచన ఏదో ఒక నాటికి రాకుండా పోతుందా? అన్నట్లు —

నాకూ ఒకరోజు ఒక ఆలోచన వచ్చింది.

అదేమిటంటే —

అపర్ణకూ, రామారావుకూ స్నేహం ఉంది.


# అలహాబాద్ బ్యాంక్‌లో నా డబల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని ఇస్తుంది

## అంటే నా డబ్బు రెండు విధాలుగా పెరుగుతుంది :



అది నిజం, అలహాబాద్ బ్యాంక్ యొక్క డబల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని కల్గిస్తుంది. నేను చాల వడ్డీని సంపాదించాను. ప్రతి క్వార్టరు యొక్క వడ్డీ నా అసలు మొత్తానికి కలుపబడుతుంది. అందువలన రాబోయే క్వార్టరులో ఎక్కువ డబ్బుపై వడ్డీ కట్టబడుతుంది.

మరియు నేను 7 సం॥లకు డిపాజిట్ చేసినట్లయితే నా అసలు మొత్తం మమారు రెండింతలుకు అవుతుంది.

* డిపాజిట్ చేయడానికి గరిష్ఠ పరిమితి 10 సం॥లు, 1000 రూ లగుణికాల్లో
* బ్యాంక్ డిపాజిట్‌పై మరియు నిర్ధారిత పెట్టుబడులతో సహా వచ్చే వడ్డీ సం॥ రూ 3000 కొ॥వ ఆదాయపన్నునుండి మినహాయింపు.
* మరియు బ్యాంక్ డిపాజిట్లు, నిర్ధారిత పెట్టుబడులు రూ 1,50,000 వరకు సంపద పన్నునుండి మినహాయింపు.
* ప్రతి సం॥ ఆర్జించిన వడ్డీకి సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది.

అలహాబాద్ బ్యాంక్‌ను మీ పొదుపు మొత్తాలను రెండింతల లాభంగా మార్చనివ్వండి. వివరాలకొరకు దగ్గరలోనున్న బ్రాంచిని దర్శించండి.

అలహాబాద్ బ్యాంక్

మీ స్వంత బ్యాంకు

(గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి సంస్థ)

U-AB-4 Tel

అదెలాంటి స్నేహమో నాకు తెలియదు కాని —

వాళ్ళిద్దరూ మంచి స్నేహితులు — అంటారు చాలామంది.

ఏ పుట్టలో ఏ పాముందో ఎలా చెప్పడం? అంటారు మరి కొందరు.

అయినా పోఖాకాలం కాకపోతే వయసులో ఉన్న ఇద్దరు ఆడా, మగా అలా తిరగవచ్చునా?—అనేది కూడా కొంతమందిలో ఉంది.

ఏది ఏమైనా, ఎవరేమనుకున్నా —

అపర్ణా, రామారావులు కలిసి మెలిసి తిరుగుతూంటారనీ సినిమాలకూ, షికార్లకూ వెళుతూంటారనీ మా కాలేజీలో అందరికీ తెలిసిన విషయమే అయితే దాన్ని గురించి ఎవరూ అంతగా పట్టించుకోరు.

కాని, అదే నా పాలిట వరప్రసాదమైంది.

ఆ విషయాన్ని ఆసరాగా తీసుకొని అపర్ణను నా వైపు తిప్పుకోవాలనేది నా అభిప్రాయం. లేదంటే ఆలోచన. మరి కాదంటే దురాలోచన.

దీన్నేమంటారు?

బ్లాక్‌మెయిల్ కాదా?

అంటే బ్లాక్‌మెయిల్ చేసి అపర్ణను వశపరుచుకోవాలని నా ఉద్దేశం. పోనీ, ముందుగా మంచిగానే అడిగితే — రైట్ — ఆలోచన బాగుంది.

ఆ ఆలోచన బాగున్నట్లే అనిపించి, ఆచరణలో పెట్టాలనుకున్నాను.

అలా అనుకొన్న కొంతకాలానికి —

ఒకరోజు సాయంత్రం —

లైబ్రరీ నుండి ఒంటరిగా హాస్టల్‌కు వెళుతూ అపర్ణను ఆటకాయించి, మాటల్లోకి దించి నా మనసులోని మాట బయటపెట్టాను.

చెంప చెళ్ళుమనిపించేలా 'సారీ' అని —

షరుగులాంటి నడకతో హాస్టల్‌వైపు వెళ్ళిపోయింది — మరో మాటకు కూడా నాకు అవకాశం ఇవ్వకుండా.

అంతే.

అలా ఒకసారి అపర్ణ చేతిలో అవమానం పొంది కూడా నాలో అపర్ణమీద కోరికను చంపుకోవడం పోయి, మరింత పెంచుకున్నాను.

ట్రై అండ్ ట్రై అన్నారు పెద్దలు.

మరి ఒక్కసారికే అలా నీరు కారిపోతే ఎలా?

నాకు నేనే ధైర్యం చెప్పుకొని, మరొకసారి, మరొకసారి ట్రై చెయ్యాలనుకున్నాను.

అపర్ణ నాకు అవకాశం ఇవ్వడం లేదు.

మరింతగా తప్పుకొని తిరుగుతూంది.

కాని, కొంతకాలానికి నాకు మరొక అవకాశం వచ్చింది. అదీ — మేము ఫైనలియర్ హౌస్ సర్జన్సీలోకి వచ్చాక.

ఆరోజు —

అపర్ణకు నైట్ డ్యూటీ — మెడికల్ వార్డులో.

నాకూ నైట్ డ్యూటీనే. అయితే నాకు సర్జికల్ వార్డులో.

డ్యూటీ అసిస్టెంట్ ఫిజీషియన్‌తో వార్డులో రౌండ్సు చేసి, ఇవ్వవలసిన పేషెంట్సందరికీ ఇంజక్షన్సు ఇచ్చి తన రూముకు వెళ్ళిపోయింది అపర్ణ.

అప్పుడు సమయం రాత్రి పన్నెండు దాటి ఉంటుంది.

వార్డులోని పేషెంట్సూ, పేషెంటు అటెండెంట్సూ మంచి నిద్రలో ఉన్నారు — ఎక్కడో ఒకరిద్దరూ మినహాయించి.

నర్సులూ, వార్డుబాయిలూ, తోటీలూ, ఇతరులూ కునికిపాట్లు పడుతున్నారు — అటు నిద్రను ఆపుకోలేక, ఇటు వృత్తి ధర్మాన్నీ పూర్తిగా విస్మరించలేక.

నేనంతా గమనిస్తూనే ఉన్నాను.

నన్నెవరూ గమనించడం లేదని నిర్ధారించుకొని, నా గది తలుపులు తెరుచుకొని, వరండాలో గబగబ నడుచుకుంటూ వెళ్ళి అపర్ణ గదికి ముందు నిలబడి, మెల్లిగా తలుపుతట్టాను.

తలుపుమీద నా వేళ్ళప్పుడు టకటక... టక్‌టక్

నా గుండెలో రైళ్ళు పరుగెడుతున్నప్పుడు చుక్‌చుక్...

అయినా నాలో ఏదో బలీయమైన కోరిక — నన్ను ముందుకు తోస్తూ, ధైర్యాన్ని నూరిపోస్తూ నా వీపు తడుతూ కొద్ది సేపటికి తలుపులు తెరుచుకున్నాయి.

తెరుచుకున్న తలుపుల వెనక అపర్ణ.

ముందు నేను.

నన్నుచూసి క్షణకాలం నివ్వెరపోయింది అపర్ణ.

ఆ తర్వాత తేరుకొని కొంచెం ధైర్యాన్ని తెచ్చుకొని·



## ఇల్లాలి సాహసం

ఇంట్లో దొంగ పడ్డాడు. ఇల్లాలు ధైర్యంగా దొంగను పట్టుకుని, గదిలోకి నెట్టి బయట గొళ్ళెం పెట్టింది. తర్వాత పోలీసులు వచ్చి ఆమె ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు.

ఇన్‌స్పెక్టరు అడిగాడు — "అమ్మా! మీకు దొంగను పట్టుకునేంత ధైర్యం ఎలా వచ్చింది. అందులోనూ చీకట్లో, ఎలా పట్టుకోగలిగారు?"

ఆమె నవ్వి: "అతను దొంగ అనుకోలేదు, ఇన్‌స్పెక్టరుగారు, మా వారనుకున్నాను. బార్ నుంచి మంచి నిషాలో వచ్చారనుకున్నా" అంది.

"మీరా?" అంది. అలా అనడంలో మీరని తెలిస్తే అసలు తలుపే తియ్యకపోదును సుమా! అనే భావం వ్యక్తమైంది.

అర్థమైంది నాకు.

నేను వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకున్నాను.

రాకరాక వచ్చిన అవకాశం. దీన్ని కూడా జారవిడుచుకుంటే ఎలా?

అందుకే మరో మాటకు కూడా అవకాశం ఇవ్వకుండా తెరచుకున్న తలుపుల మధ్య నుండి లోపలికి నడిచాను.

మీదికి వస్తున్న నన్ను చూసి పక్కకు తప్పుకుంది అపర్ణ.

'కూర్చోండి' — అని అపర్ణ అనలేదు.

నేనే కుర్చీ లాక్కుని కూర్చున్నాను.

"మీరూ కూర్చోండి' అన్నాను అపర్ణతో.

కాని, కూర్చోలేదు అపర్ణ. అపర్ణలో కోపం తొంగిచూస్తూంది.

"ఎందుకొచ్చారు?" అంది కోపాన్ని దిగమింగుకొని, లేని సభ్యతను తెచ్చి పెట్టుకొని.

'నీకోసం' అన్నాను, కోర్కె నిండిన గొంతుతో.

ఉలిక్కిపడి భయం భయంగా చూసింది అపర్ణ.

నాకు నవ్వు వచ్చింది.

ఇంతకుముందు ఒక నిమిషం ముందు ఉన్న కోపం అసహ్యభావం ఇంతలోనే ఏమైపోయాయి?

"అవును, అపర్ణా! ఇంతకాలం నీ మీద ఉన్న ప్రేమకొద్దీ నిన్ను అల్లరి పెట్టడం ఇష్టంలేక మౌనం వహించాను. నా ఓర్పుకు నన్ను నేనే అభినందించుకోవాలి, నిజంగా.

"కాని, ఇక అలా జరగదు. నా కోరికను తీరిస్తే సరేసరి. లేకపోతే నీకూ, రామారావుకూ ఉన్న అక్రమ సంబంధాన్ని గురించి కాలేజీ మొత్తానికి టాంటాం వేయిస్తాను. జాగ్రత్త!" అని బెదిరించాను.

అలా బెదిరించటమే నా పూలిష్‌నెస్.

ఆడదాన్ని ఎప్పుడూ భయపెట్టి లొంగదీసుకోలే మేమో?

అలాగే జరిగింది అప్పుడు.

రామారావు పేరు ఎత్తగానే అప్పటి వరకూ భయపడుతూన్న దల్లా పూరి అయిపోయింది.

"మిస్టర్ రాజేష్!

"నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తున్నావా?

"అయినా, నీ బ్లాక్ మెయిలింగ్‌కు భయపడి నీకు లొంగిపోతానని మాత్రం భ్రమించకు. నేనంత పిరికిదాన్ని కాదు.

"ఇక పోతే—"

"నీ వన్నట్లు నాకూ, రామారావుకూ మధ్య ఉన్నది అక్రమ సంబంధం కాదు. ఒక పవిత్రమైన స్నేహం.

"ఇక నీ ఇష్టం.

"నీ బెదిరింపులకు జడిసిపోయి నీకు లొంగిపోతానని, రామారావు లాంటి ఒక మంచి మిత్రుడిని దూరం చేసుకుంటానని అనుకోకు.

"నాకు నిద్ర వస్తూంది. దయ ఉంచి బయటికి నడిస్తే తలుపులు బిగించుకొని నిద్రపోతాను."

—అంది అపర్ణ.

# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-66-232 TL


చెప్పుతో కొట్టినట్లు అయింది.

దిక్కు తోచలేదు నాకు.

ఇప్పుడేం చెయ్యడం?

వెనక్కు తిరిగి రావడమా? లేక బలవంతంగానైనా అపర్ణను అనుభవించడమా?

ఏదో ఒకటి చెయ్యాలి. ఏదో మొండి ధైర్యం. రెండడుగులు ముందుకు వేశాను.

"చూడు, మిస్టర్ రాజేష్!

అనవసరంగా అతి తెలివికి పోయి గోతిలో పడకు. నేనేదో ఒంటరిగా ఉన్నాననీ, ఆడదాన్ని కదా— తేలికగా బల ప్రయోగం చేసి లొంగదీసుకోవాలనీ ఆత్యాశకు పోయి మీదికి వచ్చావు — జాగ్రత్త!

పెద్దగా అరుస్తాను.

ఆస్పత్రి మొత్తం తెలుస్తుంది. స్టాఫ్ మొత్తం ఉమ్మేస్తారు. ఆస్పత్రి సూపరింటెండెంటుకు రిపోర్టు చేస్తాను.

తరవాత నీ భవిష్యత్తేమవుతుందో ఆలోచించుకో." అంది అపర్ణ.

ఆ మాటలు వినటంతోనే నాలో సన్నని వణుకు.

అప్పటివరకూ ఉన్న ధైర్యం ఏమైంది?

భవిష్యత్తు మీద తీపి కొద్ది చేసేది లేక, అవమాన భారంతో వెనక్కు తిరిగాను.

అంతే—

ఆ తరవాత ఎన్నిసార్లో అపర్ణను పొందాలని ప్రయత్నించాను కాని, వీలుపడలేదు.

ఆ తరవాత హవుస్ సర్జన్సీ అయిపోవడమూ, కాలేజీ వదిలెయ్యడమూ, అపర్ణను చూసే అదృష్టానికి దూరం కావడమూ ఒకదాని తరవాత ఒకటి జరిగిపోయాయి.

* * * *

కాని —

ఇంతకాలానికి —

"మీట్ మై వైఫ్" అని సారధి పరిచయం చేస్తుంటే —

అపర్ణను చూశాను.

అసలు చూస్తానో లేదో అనుకున్న అపర్ణను మళ్ళీ ఇంతకాలం తరవాత ఇప్పుడు, ఇక్కడ, అదీ ఒక స్నేహితుని భార్యగా చూశాను.

మళ్ళీ ఇప్పుడు ఇంతకాలం తరవాత —

నాలో ఇంతకాలం నిద్రాణమై ఉన్న కోరికలు ఒక్కసారిగా విజృంభించాయి.

వెయ్యి పడగలు విప్పి బుసలు కొట్టాయి.

అప్పుడు సంపంగెలా సన్నగా, నాజూకుగా ఉండే అపర్ణ—

ఇప్పుడు బొద్దుగా, ముద్దుగా, బొండు మల్లెలా కొత్త అందాల్ని సంతరించుకొని మరీ మరీ మురిపిస్తూంది.

నోరు వూరిస్తూంది.

కోరికలు రగిలిస్తూంది.

దంపేస్తూంది.

అయినా నా కోర్కెను మరోసారి అపర్ణ దగ్గర బయటపెట్టడానికీ, బెదిరించి లొంగదీసుకోవడానికీ ఈ రెండు రోజులుగా నాకు అవకాశమే దొరకలేదు.

అయినా ఈ సారి మాత్రం లొంగుతుందన్న నమ్మక మేమిటి?

నాలో అనుమానం.

లొంగుతుంది. ఈ సారి తప్పక లొంగుతుంది.

అప్పుడు — కాలేజీ రోజుల్లో — ఒకరి భయం లేదు. భయపెట్టినా భయపడలేదు. పైపెచ్చు నన్నే భయపెట్టింది.

కాని, ఈ సారి అలా కాదుగా?

అపర్ణకు పెళ్ళయింది.

అందమైన భర్త ఉన్నాడు. అందమైన జీవితం. అనుకూలమైన దాంపత్యం.

ఇటువంటి సుఖాలను ఏ ఆడది వదులుకుంటుంది?

వదలుకోదు.

వదులుకోదు కనక నాకు లొంగిపోతుంది.

లొంగిపోయి తీరుతుంది.

ఇదీ నా నమ్మకం.

అందుకే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను.

నే నెదురుచూస్తున్న అవకాశం రానే వచ్చింది.

ఆ రోజు సాయంత్రం — సరిగ్గా ఏడుగంటల సమయంలో — సారథికి ఆస్పత్రి నుండి ఫోన్ రావడమూ, గబగబ డ్రెస్ చేసుకొని బయటికి వెళ్ళిపోతూ —

"ఒరేయ్ రాజేష్! ...

కాజువాలిటీ నుంచి ఫోనొచ్చింది. ఏదో సీరియస్ కేసుందట. బహుశా నేను రావడం లేటు కావచ్చు. నిరభ్యంతరంగా నా కోసం నిరీక్షించకుండా నువ్వు భోజనం చేసి రెస్టు తీసుకో." అని నాతో చెప్పి,

అపర్ణను పిలిచి—

"చూడు, డియర్! రాజేష్‌కి ఏం కావాలో దగ్గర ఉండి అన్నీ చూడు. అసలే బిడియస్థుడు.

— అని చెప్పినప్పుడు —

నాలోని కోర్కెలకు రెక్కలు వచ్చాయి.

అందుకే —

సారథి వెళ్ళిన ఒక అరగంటకు నా లోని కోర్కెలు నన్ను తొందర పెట్టేస్తూంటే—

ఏవేవో ఊహించుకుంటూ అపర్ణ గదివైపు నడిచాను.

అపర్ణ గది గుమ్మంలో నిలబడిపోయాను.

అపర్ణ— తన గదిలో— డన్‌లప్ బెడ్ మీద బోర్లా పడుకొని కాళ్ళు రెండూ పైకిలేపి, ఒకదానితో మరొకటి పాదాన్ని తాళంగా తాకిస్తూ, ఏదో నవల చదువుతూంది.

మోకాళ్ళవరకూ జారిపోయిన చీర, తెల్లని పిక్కలు, అస్తవ్యస్తంగా ఉన్న చీర, ఎత్తైన పిరుదులు, సన్నని నడుము, ఆ పైన ...

మెర్క్యురీ లైట్ కాంతిలో ఆమె అందాలు నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేస్తూంటే—

నా ఉనికిని తెలియజేస్తూ ఒక పొడిదగ్గు దగ్గాను.

నా ఉనికిని గమనించినట్లు లేదు అపర్ణ.

తనపాటికి తను చదువుకొంటూనే ఉంది.

నాలో క్షణకాలం తత్తరపాటు.

ఒక స్నేహితుడి భార్యను ఇలా వూహించడం ఎంతవరకు న్యాయం? మిత్రద్రోహం కాదా?

ఆ ఆలోచన క్షణికమే.

కామోద్రేకంలో ఉన్న నాకు న్యాయమూ, ధర్మమూ ఒక్కక్షణం గుర్తు వచ్చినా, అవి క్షణికాలే. నాలో వివేకం నశించింది.



అన్యాయమే జయించింది.

మరోకసారి దగ్గాను — అపర్ణ నా ఉనికిని గమనించాలని.

ఈ సారి ఉలిక్కిపడింది అపర్ణ. నన్ను చూసింది. చీర సర్దుకొంది.

ఠంగున మంచం మీద నుండి దూకింది.

భయం భయంగా నా కళ్ళల్లోకి చూస్తూ, నిలబడిపోయింది.

నేను లోపలికి అడుగు పెట్టాను.

నన్ను చూసి అపర్ణ వణికిపోతూంది.

నేనంత రాక్షసుడులా కనిపిస్తున్నానా? అపర్ణ నన్నుచూసి ఎందుకలా వణికిపోతూంది? క్షణం ఆమెనుచూస్తే జాలివేసింది.

అయినా నా నిర్ణయం మారదు.



S 801 Tel
కేమెల్ సిరా
ఆరు ఆకర్షణీయమైన రంగులలో—
బాగా ప్రవహిస్తూ, అందంగా,
చక్కగా రాసేందుకు కేమెల్ సిరా.

పళ్ల డాక్టర్లు చెబుతున్నారు
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.
ఫోర్‌హేన్స్ డబుల్ యాక్షన్ టూత్‌బ్రష్ వాడండి
మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది




పళ్లను బ్రష్ చేసుకోవడానికీ, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హేన్స్ పద్ధతి నేర్చుకోండి. «పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే పోస్టు ఖర్చుకోసం 25 పైసల స్టాంపు జతపరుస్తూ ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హేన్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B9-219, పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020.
ఏ భాషలో కావాలో వ్రాయండి.

ఫోర్‌హేన్స్ టూత్ బ్రష్‌లు
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్) * జూనియర్ * బేబీ

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd.
219F-152 TEL

నాలో ఏదో బలీయమైన కోరిక.

అంతే

అపర్ణ కళ్ళలోకే చూస్తూ, కోర్కెలు తొందర చేస్తూంటే అడుగులో అడుగు లేసుకుంటూ, ఏవేవో ఊహించుకుంటూ అపర్ణ వైపు నడిచాను.

# సారధి

కాజావాలిటీ ముందు కారు పార్కుచేసి, కారుదిగి, గబగబ లోపలికి నడిచాను.

నన్ను చూసి ఎదరు వచ్చాడు కాజావాలిటీ మెడికల్ ఆఫీసరు.

కేసు దగ్గరికి తీసుకు వెళ్ళాడు.

అది ఎండ్రిన్ పాయిజన్.

నేను వెళ్ళేసరికే విషాన్ని కక్కించడమూ, అత్యవసరమైన చికిత్స చెయ్యడమూ జరిగిపోయింది. సెక్రైవ్ ఎక్కుతూంది.

కేసును ఒకసారి పరీక్ష చేశాను.

నో హోప్స్! ఆల్‌మోస్ట్ డెత్ బెడ్‌లో ఉంది పేషెంటు.

మరో పది పదిహేను నిమిషాల్లో చనిపోవచ్చు.

ఆ విషయమే చెప్పాను సి. ఎమ్. ఓ. కి.

అయినా మానవ ప్రయత్నం మానకూడదుగదా! నా శాయశక్తులా ప్రయత్నం చేశాను. ఎన్ని చేసినా, ఎంత ప్రయత్నించినా ఫలితం శూన్యం.

నేను వూహించిన విధంగానే పేషెంటు పదిహేను నిమిషాలకల్లా చనిపోయింది.

ఎందుకో నా మనస్సు చివుక్కుమంది.

నేనెన్నో చావుల్ని చూశాను.

కాని, ఈమె చావు నన్ను కొంచెం కదిలించింది.

కారణం ఏమిటంటె—

ఎండ్రిన్ తీసుకొని చనిపోయిన అమ్మాయికి మహా అయితే పాతిక సంవత్సరాలు ఉంటుందేమో? అందంగా, నిజంగా చాలా అందంగా, ముట్టుకుంటే కందిపోయేటంతగా ఉందామె రంగు.

అంత చిన్న వయస్సులో ఎండ్రిన్ త్రాగేటంత విరక్తి ఎందుకు కలిగింది?

పెళ్ళి అయిందా? లేక అవివాహితేనా ఇంకా?

ఆలోచనలు నాలో సుళ్ళు తిరుగుతూంటె—

కుర్చీలో కూర్చుని డెత్ సర్టిఫికెట్ వ్రాస్తున్నాను.

నా ఆలోచనలు పసిగట్టే నట్లున్నాడు — నా ఎదురుగా కూర్చున్న సి. ఎమ్. ఓ. ఆ అమ్మాయిని గురించిన వివరాలు చెబుతున్నాడు.

"ఆ అమ్మాయి ఎం. ఎ. చదివిందట, సార్!

ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం కూడా చేస్తోంది.

పెళ్ళి అయింది. భర్త సెంట్రల్ గవర్నమెంట్‌లో ఆఫీసరు. ఇద్దరు సంతానం — ఒక ఆడపిల్ల, ఒక మగపిల్లవాడు.

కాని, ఆ అమ్మాయికి సంసారంలో సుఖంలేదు.

భర్తకు ఆమె మీద అనుమానంట, సార్! ఎప్పుడూ దేనికో ఒకదానికి ఆమెను పాధిస్తూ ఉంటాడుట. అక్కడికి ఎందుకు వెళ్ళావు? ఇక్కడికి ఎందుకు వెళ్ళావు? వాళ్ళతో ఎందుకు మాట్లాడావు? వీళ్ళతో

నైమిశం

# పంజరంలో పక్షి



**మౌలానా** రూమీ అనే సూఫీ వేదాంతి చెప్పిన కథ ఇది.

పర్షియా దేశంలోని ఒక వ్యాపారి వద్ద పంజరంలో ఒక పక్షి ఉండేది. ఆ పక్షి భారత దేశానికి చెందినది. ఆ వ్యాపారి ఒకమారు పనిమీద భారత దేశానికి ప్రయాణమవుతూ, "నీ దేశంనుండి నీ కేమైనా తీసుకు రమ్మంటావా?" అని ఆ పక్షి నడిగాడు. పక్షి తనకే ఇతర కోరికలు లేవనీ, తనకీ నిర్బంధం తొలగించి స్వేచ్ఛను ప్రసాదించ మనీ కోరింది.

"అదిమాత్రం వీలుపడదు. మరేదైనా కోరుకో" మని అన్నాడు వ్యాపారి.

అలాగైతే భారతదేశం వెళ్ళినప్పుడు అక్కడ ఫలానా అడవిలో స్వేచ్ఛగా తిరుగాడుతున్న తన సహచర పక్షులను కలిసి తన నిర్బంధం గురించి తెలియజేయమని కోరింది ఆ పక్షి.

అలాగేనని ఆ వ్యాపారి భారతదేశం వచ్చినప్పుడు పక్షి చెప్పిన అడవిలోకి వెళ్ళి, అక్కడి పక్షి సమూహంతో తన వద్ద నిర్బంధంలో ఉన్న పక్షి కబురు అందజేశాడు. అతడా మాట అనీ అనగానే తన దగ్గర ఉన్న పక్షిలాంటిదే ఒకటి చెట్టుమీదనుంచి నిర్జీవ ప్రతిమలాగా నేలమీద పడిపోయింది. ఇలా పడిపోయిన ఈ పక్షి బహుశా తన వద్దనున్న పక్షికి దగ్గరి చుట్టం అయి ఉంటుందని అనుకొని, దాని చావుకు తాను కారణమైనందుకు వ్యాపారి చాలా చింతించాడు.

వ్యాపారి పర్షియా దేశానికి తిరిగి వెళ్ళగానే— "నా కేమైనా మంచి కబురు తెచ్చావా?" అని అడిగింది పంజరంలో పక్షి.

"నే చెప్పబోయే దుర్వార్త విని నువ్వు ఎలాగో ఒర్చుకోవాలి. నీ నిర్బంధం గురించి అక్కడ చెప్పానో, లేదో—నీ దగ్గర చుట్టమేమో, నీలాంటిదే మరొక పక్షి హటాత్తుగా నా కాళ్ళవద్ద నేలమీద పడిపోయింది" అన్నాడు.

ఈ మాటలు వినగానే పంజరంలోని పక్షి అక్కడే కుప్ప కూలిపోయింది. అచేతనంగా కనుపిస్తున్న తన పక్షిని చూచి, 'దగ్గరి చుట్టం చనిపోయిందని తెలిసేసరికల్లా గుండె పగిలి ఇది కూడా ప్రాణం విడిచినట్టుంది' అనుకొని విచారగ్రస్తుడైన ఆ వ్యాపారి, దానిని పంజరంలో నుంచి తీసి కిటికీవద్ద ఉంచాడు. వెన్వెంటనే కిటికీలో నుంచి అకస్మాత్తుగా లేచి ఆ వ్యాపారి చూస్తుండగానే ఆ పక్షి అవతల ఉన్న చెట్టుమీదికి ఎగిరి కూర్చున్నది.

"నువ్వేదైతే నాకు దుర్వార్తగా తెచ్చావో నిజానికి అది నాకు ఉత్తమ సందేశమే! విషయం నీ విప్పుడు గ్రహించుకో. నేను నిర్బంధింపబడానని తెలిసి, నిర్బంధంలో నుంచి తప్పించుకునే ఉపాయం ఆ అడవి పక్షి నన్ను నిర్బంధించిన నీ ద్వారానే బహు నేర్పుగా తెలియజేసింది" అంటూ విముక్తమైన ఆ పక్షి స్వేచ్ఛగా ఎగిరిపోయింది.

-సీలంరాజు

---

ఎందుకు మాట్లాడావా? — అని ఎప్పుడూ తిడుతూ, కొడుతూ ఉంటాడుట, సార్!

ఈ రోజు సాయంత్రం కూడా — అయిదు గంటల ప్రాంతంలో — భార్యాభర్తల మధ్య ఏదో ఘర్షణ జరిగిందట, సార్! భర్త కొట్టి నానా మాటలూ మాట్లాడాడట, సార్! అంతే!

ఆ తరవాతే ఇలా ఎండ్రిన్ త్రాగటం.

ఈ విషయాన్ని ఇరుగు పొరుగు వాళ్ళు చెబుతూంటే నాకే ఆశ్చర్యం వేసింది, సార్ ..."

సి. ఎస్. ఓ. ఇంకా ఏవేవో చెప్పుకు పోతున్నాడు.

నేను వినే పరిస్థితిలో లేను.

నా బుర్ర ఆలోచనలతో వేడెక్కిపోతూంది.

ఒక విద్యాధికుడు, అందునా ఉన్నతమైన పదవిలో ఉన్న వ్యక్తి, పదిమంది తోనూ తిరుగుతూ, లోకజ్ఞానం సంపాదించుకోవలసిన వ్యక్తి ఇంత సంకుచిత స్వభావాన్ని కలిగి ఉంటాడా?

అసలు అతడు భార్య ఎడల ప్రవర్తించ వలసిన తీరేనా ఇది?

తన భార్య శీలాన్ని శంకించే వాడు ఆమెతో ఎందుకు ఇంతకాలం కాపురం చెయ్యాలి?

విడాకుల కోసం కోర్టుకు వెళ్ళవచ్చును గదా?

కోర్టుద్వారా విడిపోవచ్చును కదా!

అదీ కాక—

భార్యతో కాపురం చేస్తూ, ఆమె శీలాన్ని అనుక్షణం శంకిస్తూ, ఆమెను రోజూ అనరాని మాటలూ అని, తిట్టి, కొట్టి, అవమానించి, చిత్రహింసలు పెట్టే అధికారం అతని కెవరిచ్చారు?

తాళికట్టినంత మాత్రాన భార్య మీద అన్ని అధికారాలూ కలిగి ఉన్నట్లేనా?

భార్యను అర్థంచేసుకొని, ఆమెను ప్రేమించి, అభిమానించి, సమాన గౌరవం ఇచ్చి ఆదరించలేని వాడు —

భార్యను దండించి, శాసించే అధికారానికి ఎలా అరు డవుతాడు?

భార్య సంపాదించాలి.

కాని, ఆమె పది మందిలోనూ తిరగకూడదు.

భార్య అందంగా ఉండాలి.

కాని, ఆమెను మానవమాత్రు లెవడూ కన్నెత్తి చూడరాదు.

ఎంత విచిత్రమైన ప్రకృతి!

పోనీ, అంత అనుమానం ఉన్న మనిషి, భార్యని ఉద్యోగం మానిపించి ఇంట్లోనే ఎందుకు ఉంచుకో కూడదు?

పోనీ, మగాడికి బుద్ధిలేదు అనుకుందాం.

మొగుడు అనుమానాల పుట్ట అనుకుందాం.

వాడు రాచి రంపాన పెడుతున్నాడే అనుకుందాం.

వాడితో కాపురం చెయ్యడం ప్రాణాంతకమనే అనుకుంటాం.

అలా అనుకొన్న ఆడది ఏం చెయ్యాలి?

అందులోనూ ఉన్నత విద్య నభ్యసించి, ఉన్నత పదవిని అలంకరించిన ఆడది ఏం చెయ్యాలి?

దుర్మార్గుడైన మొగుడి బారి నుండి పారిపోంచో లేదా వేరుపడిపోయి, కోర్టుద్వారా విడాకులు పుచ్చుకొని హాయిగా బ్రతక వచ్చునే!

చట్టాలు, కోర్టులు ఉన్నది మనిషి, హక్కుల్ని పరిరక్షించడానికేకాని, భక్షించడానికి కాదుగదా?

FREE ! **ముత్యాల సరాలు** ఉచితం !

## నిర్లక్ష్యం

"సోమరివాని చేను నేను దాటిరాగా, తెలివి లేనివాని ద్రాక్ష తోట నేను దాటిరాగా ఇదిగో దాని యందంతట ముళ్ళ తుప్పలు బలిసి యుండెను. దూలగుండ్లు దానిని కప్పి ఉండెను. దాని రాతి గోడ పడియుండెను" అని మహాజ్ఞాని సొలొమోను సెలవిచ్చెను.

పంట భూమిని బీడు భూమిగా మార్చాలని ఎవ్వరూ కోరుకోనరు. అయితే భూమిని దున్నకుండ, కలుపు మొక్కలు తియ్యకుండ, దానిని నిర్లక్ష్యముగా విడిచినట్లయితే పంట భూమి బీడు భూమిగా మారి పోవుటకు ఎక్కువ కాలము పట్టదు. వ్యాపారములో నష్టము పొగొట్టుకొనుటకు దొంగతనము చేయ నవసరము లేదు. దొంగ సంతకాలు కూడ పెట్ట నవసరము లేదు. మంచి వ్యాపారము పెట్టి దానిని గూర్చి శ్రద్ధ పట్టించుకొనకుండా నిర్లక్ష్యముగా ఉంటే చాలు. ఆ వ్యాపారము దివాళా తీయుటకు ఒక క్షణం కూడ పట్టదు. వ్యాధిగ్రస్తుడు చావాలనుకుంటే విషపానము చేయ నవసరము లేదు. వాడి గుండెల్లో గునపము గుచ్చ నవసరము లేదు. వ్యాధిని కుదుర్చుటకు వైద్యులు పాటించమన్న సలహాను నిర్లక్ష్యము చేస్తే ఆ రోగి మరణించటం నిశ్చయం. కేవలం నిర్లక్ష్యముతో ఎన్నెన్నో ప్రమాదాలు జరిగిపోతున్నాయి. ఎంతోమంది అనుకోని క్షణంలో వారి ఆశువులను కోల్పోతున్నారు.

"మంచి కార్యము చెయ్యాలనే జ్ఞానం ఉన్నా దానిని నిర్లక్ష్యముతో చేయకుండా వుండిపోవుట చేత చెడు కార్యములను వర్ధిల్ల చేయుచున్నాము. సత్యాన్ని దాచినప్పుడు అది అసత్యము వర్ధిల్లుటకు దారి తీస్తుంది. కేవలము నిర్లక్ష్యము చేత క్రీస్తుని గూర్చి తెలుసుకొనకుండా అనేకులు మరణించారు. మంచి చెడుగుల మధ్య, స్వర్గ నరకముల మధ్య, దేవుడు దెయ్యాల మధ్య, పరలోక పాతాళ లోకముల మధ్య ఎన్నిక చేసికొనవలసిన తరుణం వచ్చినప్పుడు నిర్లక్ష్యంగా కాలవిలంబనం చేసి నరకానికి జారిపోయిన వారు ఎంతమంది లేరు! దేవుడే లేడని చెప్పుకొని మరణించినవారు మరణించగా జీవించు చున్నవారు అనేకులు కూడ ఆ దారిలోనే నడచిపోతున్నారు. ఈ లోకములో "నీతిమంతుడు లేడు— ఒక్కడును లేడు. అందరూ త్రోవ తప్పి ఏకముగా పనికిమాలిన వారైరి" అని బైబిలులో వ్రాయబడి యున్నది. ఈ లోకములోనివారు దైవ కుమారుడైన క్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే గాని, లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను ఈ లోకములోనికి పంపలేదు. క్రీస్తునందు విశ్వసించు వారికి తీర్పు తీర్చబడదు. వెలుగులోనికి వచ్చినా గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమించకుండా చీకటినే ప్రేమించిరి. దుష్కార్యములు చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును. తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు ఆయన వెలుగు నొద్దకు రాడు. వెలుగులో సమస్తమైన అశుభ్రత స్పష్టంగా కనబడగలదు గనుక చీకటి క్రియలు చేయువారు తమ క్రియలు బయలు పరచబడగలవని వెలుగు నొద్దకు రారు. చీకటిలో నశించిపోవుచున్నవారిని వెదికి రక్షించుటకు క్రీస్తు ఈ లోకమునకు వెలుగై వచ్చాడు. ఆ క్రీస్తును గూర్చి తెలుసుకొన్నారా?

-చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం !! ఉచితం !!!

కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, మానవాళికి ఆయన కమనీయ బోధలు తెలిపే ఆకర్షణీయమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

ఫార్ కార్నర్స్,
పోస్టు బాక్సు నెం. 35,
ఖైరతాబాద్,
హైదరాబాద్-4

FAR CORNERS.

GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS.


అన్నీ తెలిసి ఉండీ ఆమె అలా ఎందుకు చేసింది?

ఎందుకు ప్రాణత్యాగం చేసుకుంది?

ఎందుకు విషం మింగి బలవంతం చావును కోరుకుంది?

హే భగవాన్!

ఏమిటీ త్యాగం?

ఎందుకీ త్యాగం?

ఎవర్ని ఉద్ధరించడానికి?

ఎవర్ని దండించడానికి?

ఏమిటో నా మనసు వికలమైపోయింది.

ఆలోచనలు ఎంతకూ నన్ను వదిలిపెట్టడంలేదు.

ఏది ఏమైనా ఒక నిండు ప్రాణం బలి అయిపోయింది.

ఆమె ప్రాణాల్ని ఎవరూ కాపాడలేక పోయారు.

లేచి నిలబడ్డాను.

సి. ఎస్. ఒ. కారు వరకూ వచ్చి, నాకు థాంక్స్ చెప్పాడు.

కారులో కూర్చుని, కారు స్టార్టు చేశాను.

కారు కదిలింది.

కారుతోబాటు మళ్ళీ నా ఆలోచనలు కదిలాయి.

ఆమె ఆత్మహత్య చేసుకోకుండా భర్తనుండి ఎందుకు విడిపోలేదు? అనే ప్రశ్న నన్ను పీడిస్తోంది.

కారణం ఏమిటి?

అలా ఎందుకు చెయ్యలేకపోయింది?

సంఘానికి భయపడా?

భర్తనుండి దూరంగా బ్రతుకుతున్న ఆడదానికి ఈ సంఘం రక్షణ కల్పించలేదనా? ఈ చట్టాలూ, కోర్టులూ న్యాయం చేకూర్చలేవనా?

ఈ సమాజం విసిరే సూటీ పోటీ మాటల్ని భరించి బ్రతికే మనోధైర్యం లేకనా?

ఎందుకు ఆమె ఆత్మహత్య చేసుకుంది?

నా ఆలోచనలతోబాటు కారు వేగం కూడా పెరుగుతూంది.

* * *

కారు గరాజ్‌లో పెట్టి ఇంట్లోకి నడిచాను.

రాజేష్‌కు బోర్ కొడుతూ ఉంటుంది—అనుకొంటూ గెస్టురూములోకి అడుగు పెట్టాను. గెస్టురూములో రాజేష్ లేడు. ఏమైనాడు చెప్మా? అనుకుంటూ—డ్రెస్ చేంజ చేసుకోవడానికి డ్రెస్సింగ్ రూములోకి వెళ్తోతూ—ఆ పక్క రూములోంచి ఏవో మాటలు వినిపించి టక్కున ఆగిపోయాను.

సహజమైన కుతూహలం వాలో జనించి ఒక్క క్షణం నిలబడిపోయి, చెవులు రిక్కించాను.

"సారీ రాజేష్! ఇప్పుడు కూడా నన్ను మ ప్విలా వెంబడిస్తావని నే నూహించలేదు"— అంటూంది ఒక ఆడ గొంతు.

అవును. ఆ గొంతు అపర్ణదే.

అంటే?

అంటే? !

ఆ గదిలోనే—అపర్ణ ఉన్న గదిలోనే—అపర్ణ ఎదురుగా నిలబడి రాజేష్ ఉన్నాడన్నమాట!

అవును. ఉండే ఉంటాడు.

అవునా—

అపర్ణ అలా ఎందుకు మాట్లాడుతూంది?

రాజేష్ అపర్ణకు ఇంతకుముందే తెలుసన్నమాట!

అయితే—

వారిద్దరికీ మధ్య ఉన్నది ఎటువంటి సంబంధం?

ఎటువంటి పరిచయం?

నాలో కుతూహలం పెరిగిపోతూంది.

నాలోని కుతూహలం నన్ను కదలనివ్వలేదు.

నెమ్మదిగ, పిల్లిలాగా, శబ్దం చెయ్యకుండా, అడుగులో అడుగు వేసుకొని, అపర్ణ గది దగ్గరికి నడిచి, గుమ్మం పక్కనే నిలబడ్డాను— చెవులు రేటలు చేసుకుని, గుండె బిగబట్టుకొని.

"అపర్ణా!

బాగా ఆలోచించుకో. నీ మీద నాకున్న మోజ కొద్దీ నిన్నింతగా బ్రతిమాలుతున్నాను.

అప్పుడు కాలేజీలో చదివే రోజుల్లో నా కోరికను తిరస్కరించావు. నీకూ, రామారావుకూ సంబంధం ఉందనీ, నిన్ను నలుగురిలో అల్లరిపాలు చేస్తాననీ బెదిరించి భయపెట్టినా నువ్వు నాకు లొంగలేదు.

ఆ రోజులు వేరు.

అప్పుడు నువ్వు ఒంటరి దానివి. ఒక్క తల్లి దండ్రులకు తప్ప మరెవరికీ భయపడవలసిన అవసరం నీ కప్పట్లో లేదు.

ఒక వేళ నీ తల్లి దండ్రులకు తెలిసినా నీ తప్పును కడుపులో దాచుకుంటారే కాని, నిన్ను దూరం చేసుకోరు.

అందుకే నన్నప్పుడు ధైర్యంగా తిరస్కరించావు. నా బెదిరింపులు పెడచెవిని పెట్టావు. కాని, ఇప్పుడు వేరు. ఈ పరిస్థితులు వేరు. ఇప్పుడు నీవు భర్తతో హాయిగా కాపురం చేసుకుంటున్నావు. చక్కని సంసారం. అన్యోన్యమైన దాంపత్యం. ఇప్పుడు నీ గత జీవితం గురించి నీ భర్తకు తెలిస్తే ఏమవుతుంది? నీవు కాలేజీలో నడిపిన భాగవతం నీ భర్తకు తెలియకపోవచ్చు.

అందువల్లనే నీ భర్త నిన్నింకా ప్రేమిస్తున్నాడు, నువ్వు పతివ్రతవనే భావిస్తున్నాడు. అందుకే గౌరవిస్తున్నాడు. అభిమానిస్తున్నాడు. కాని నీ గత జీవితం తెలిస్తే ఏమవుతుంది?

నీ బ్రతుకు బండలైపోతుంది.

నీ జీవితం బజారున పడుతుంది.

అందుకే, అపర్ణా!—

నే నింతగా చెబుతున్నాను. బాగా ఆలోచించుకో—

నీకు శీలం కావాలో, లేక నీ సంసారం కావాలో.

నా కోరిక తీరిస్తే నీ రహస్యం భద్రంగా నా గుండెలోనే ఉంటుంది. లేదా నా గుండె దాటి నీ భర్త గుండెలో అగ్ని జ్వాలలు సృష్టిస్తుంది. నీ సంసారంలో దావానలం రేగుతుంది.

ఏది కావాలి?

సంసారమా? శీలమా?

ఏది? ఏది?..."

రాజేష్ భయపెడుతున్నాడు.

"రాజేష్!

నువ్వింత నీచానికి ఒడికడతావని వూహించి ఉన్నట్లయితే అసలు నిన్నీ ఇంట్లోకి అడుగు పెట్టనిచ్చేదాన్నే కాదు.

అప్పుడు—కాలేజీలో చదివే రోజుల్లో—ఏదో తెలిసీ తెలియని వయస్సులో, నా మీద మోజు కొద్దీ నన్ను లొంగదీసుకోవాలని, నన్ననుభవించాలని అలా ప్రవర్తించి ఉన్నప్పటికీ—

ఇప్పుడు విదేశాల్లో ఉంటూ, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత పదవిలో ఉన్న నీలో—

పరివర్తన వచ్చి ఉంటుందనీ, నీ వక్ర బుద్ధిని మార్చుకొని ఉంటావనీ, పూర్వంలో నన్ను చేసిన అల్లరికి అపాలజీ చెప్పుకుంటావనీ భ్రమించాను. నా ఆలోచనలు తారుమారయ్యాయి.

అయినా నిన్ను చూసి ఇప్పటివరకూ భయపడుతూనే వచ్చాను. పులినీ, పామునూ మంచి మాటలతో లొంగ తీసుకోలేము గదా? నమ్మి నోట్లో వేలు పెట్టలేము గదా!

అంతే నీ తత్వం కూడా!

నీవూ విష పూరితమైన మనిషివే. నిన్ను నమ్మటం నాదే పొరపాటు. అందుకే ఒక నిర్ణయానికి వచ్చాను.

నాలో ఇప్పుడు భయం పోయింది. తెగింపు వచ్చేసింది. పిల్లిని గదిలో పెట్టి, గది తలుపులు బంధించి, హింసిస్తే ఏం చేస్తుంది? పిల్లి పులి అయిపోతుంది. కనుగుడ్లు పీకేస్తుంది. అంతే, రాజేష్—ఆడది కూడా. నువ్వు నా జీవితాన్ని నాశనం చెయ్యాలని చూస్తే అది నీ భ్రమ. సుఖమైన నా సంసారాన్ని ఎరగా పెట్టుకొని, నన్ను అనుభవించాలని ప్రయత్నిస్తే అది ఇంకా భ్రమ—నీ వెర్రితనం.

రాజేష్!

నమ్మితే పూడిపోయే ముక్కును ఎంతకాలమని జాగ్రత్తగా పట్టుకుంటాము—చెప్పు?

నువ్వు చెప్పినంతమాత్రాన నువ్వు చెప్పినదంతా నిజమనుకొని నమ్మి, నా శీలాన్ని శంకించి, నన్ను నిలదీసి అడిగే మొగవాడితో నేను కాపురం చెయ్యమన్నా చెయ్యను.

అది నా తత్వానికి విరుద్ధం.

ఇంతకాలం నాతో కాపురం చేసి నన్ను అర్థం చేసుకోలేని నా భర్త, నా శీలాన్ని గుర్తించలేని నా భర్త, ఎవరో చెప్పిన మాటలు విని, అవి నిజమని నమ్మితే అటువంటి భర్తతో కాపురం చెయ్యకపోయినా నష్టంలేదు.

అందుకే నేనేమీ బాధపడను.

నన్ను అనుమానించి, అవమానించే వాడితో కాపురం చెయ్యడం ఆత్మాభిమానాన్ని చంపుకొని బ్రతకటమే అవుతుంది.

తెలిసిందా, రాజేష్?

కాబట్టి నువ్వేం చేసుకోవాలన్న చేసుకోవచ్చు. అది నీ ఇష్టం.

అంతేకానీ, నీ బెదిరింపులకు లొంగిపోయి నీకు లొంగిపోతానని మాత్రం వూహించకు. అది నీ భ్రమే అవుతుంది."

అపర్ణ మాటలు చాలా దృఢంగా ఉన్నాయి.

"అయితే నీ అభిప్రాయాన్ని మార్చుకోనంటావు?" కోపంగా అడిగాడు రాజేష్.

"పిచ్చివాడయినా! ఆడదానికి శీలమే ప్రధానం. అని నేను నీకు నేరుగా చెప్పనవసరం లేదను కుంటా.

ఇక ఆ శీలం పోయిన తరవాత ఆడది బ్రతికినా ఒక్కటే, చచ్చినా ఒకటే. మైలపడిన నా శరీరాన్ని నన్నభిమానించి, ప్రేమించి, గౌరవించే నా భర్తకు అర్పించమంటావా? అలా నా భర్తను వంచించమంటావా?

అది భారత స్త్రీ ధర్మమేనా?

చెప్పు రాజేష్! చెప్పు.

నీక్కూ అక్కలూ, చెల్లెళ్లూ ఉండే ఉంటారు. పోనీ, వాళ్ళెవరూ లేకపోయినా జీవం నిన్ను తొమ్మిది నెలలూ మోసి, కని, పెంచిన నీ తల్లి ఉంది.

వాళ్ళందరూ నాలాంటి ఆడవాళ్ళే. వారికీ నాలాంటి విషమ పరిస్థితే ఎదురైతే ఏం చేస్తారు?

వెధవ శీలం — అని బెదిరించిన మొగవాడికి తన శీలాన్ని అర్పిస్తుందా? లేక తిరగబడి శీలాన్ని కాపాడుకుంటుందా?

చెప్పు, రాజేష్! చెప్పు—ఏం చేస్తారు నీ ఆడవాళ్ళు?

ఒకవేళ నీ ఆడవాళ్ళు శీలానికి తక్కువ ప్రాధాన్యం ఇచ్చి పరాయి మగవాడికి ఆనందంగా అర్పించినా —


నేను నీ ఆడవాళ్ళ లాంటి ఆడదాన్ని కాదు.

నాకు శీలమే ప్రధానం.

తెలిసిందా, మిస్టర్ రాజేష్? ఇక నీ బెదిరింపులు కట్టిపెట్టి గుట్టుగా ఇక్కడి నుండి వెళ్ళు." అపర్ణ గొంతు.

"అంతేనా?" రాజేష్ గొంతు.

"ముమ్మాటికీ అంతే. మరోమాట. నేను ఆడదాన్ని కదా అని, ఒంటరిగా ఉన్నాను కదా అని నన్ను బలవంతం చేసి, నీ మగ బలాన్నీ, పశుబలాన్నీ ప్రదర్శించి, నన్ను లొంగ తీసుకోవాలని ప్రయత్నించితే ఏమవుతుందో తెలుసా? నీ శవం కానీ, నా శవం కానీ ఇంకా సేపట్లో ఇక్కడికి వస్తే



కారణం

ఒకామె నర్సు ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వెళ్ళింది. ఇంటర్వ్యూ బోర్డులో ఉన్న డాక్టరు ఆమెను ప్రశ్నించాడు.

డాక్టరు: కవలలు కలగడానికి కారణం ఏమిటో చెప్పగలవా?

నర్సు: ఒక్కరు పుట్టడానికి ఏది కారణమో కవలలు పుట్టడానికి అదే కారణం అనుకుంటా, డాక్టర్!

నా భర్త — అదే నీ స్నేహితుడికి — ప్రత్యక్ష మవుతుంది. ఖబడ్దార్! జాగ్రత్త!"

హెచ్చరించింది అపర్ణ.

అపర్ణ గొంతు దృఢంగా, అన్నింటికీ తెగించినట్లుగా ఉంది.

తరవాత అంతా నిశ్శబ్దమే.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను.

గదిలోంచి మాటలు వినిపించడం లేదు. బహుశా బహుశా గదిలోంచి రాజేష్ బయటికి వచ్చే ప్రయత్నంలో ఉండి ఉండాలి.

రాజేష్ వచ్చేస్తే నేను కనిపిస్తాను.

అలా కనుపించడం నా కిష్టం లేదు.

ఒకవేళ రాజేష్ బయటికి రాకుండా అపర్ణను బలత్కారిస్తాంటే —

అపర్ణ పెనుగులాట వినిపించాలి.

అరుపులు వినిపించాలి.

నో...నో అలా జరుగదు.

నా వూహ ప్రకారం రాజేష్ అంత దుర్మార్గానికి సాహసించడు.

అంత ధైర్యం వాడిలో లేదు.

ఇది ఏమైనా నేను ఇంకా అక్కడే నిలబడి పోవడం అంత సమంజసంగా అనిపించలేదు నాకు.

అందుకే —

గబగబ అడుగులు వేసుకుంటూ బయటికి నడిచాను.

కాలింగ్ బజర్ ప్రయోగించాను.

కాని, తొందరగా లోపలికి వెళ్ళలేదు.

అపర్ణ కళ్ళు నీళ్ళు తుడుచుకోవడానికీ, రాజేష్ తన గది లోనికి వచ్చి స్థిరపడటానికీ కొంచెం వ్యవధి ఇచ్చి మరీ లోపలికి నడిచాను.

## ఉపయుక్తి

నిజానికి ఈ కథ ఇంతటితో అయి పోయింది.

కాని —

ఈ కథ చదివిన తరవాత చాలామందికి చాలా చాలా అనుమానాలు రావచ్చు.

ఒకటి.

నిజంగా అపర్ణకు రామారావుతో అక్రమ సంబంధం ఉదా? అపర్ణ నిజంగా పెళ్ళికి ముందే శీలాన్ని కోల్పోయిందా?

రెండు.

పరాయి మగవాడు తన భార్యను చెరపట్టడానికి ప్రయత్నిస్తున్న సమయంలో కూడా రంగ ప్రవేశం చెయ్యకుండా సారథి ఎందుకు మౌనం వహించాడు?

డిష్యూం... డిష్యూం అని రాజేష్‌ను ఎందుకు నాలుగు వాయించలేదు?

మూడు—

నిప్పు లేనిదే పొగరాదు గదా?

అటువంటప్పుడు తన భార్యను గురించి చెడుగా మాట్లాడి ఒక వ్యక్తి మాటలు పూర్తిగా విని కూడా ఇంకా సారథి అపర్ణతో కాపురం చేస్తాడా?



### గొప్ప చిక్కే

ఒకతను డాక్టరు దగ్గరకు వెళ్ళి నీరసం తగ్గడానికి ఏవేవో టానిక్కులు, మందులు రాయించుకున్నాడు. డాక్టరు అన్నాడు—"ఇవి వాడుకుంటూ, మంచి పండ్లు, కాయలుగా తింటూండు. తొక్కలు పారెయ్యకు. తొక్కవి లోనే విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు నీకు ఏ పండ్లు అంటే ఇష్టం?" అని అడిగాడు.

రోగి టక్కున—"కొబ్బరికాయలు" అన్నాడు.

రోగి నీరసం డాక్టరుకు పట్టుకుంది.

లేక నాలుగు తన్ని పుట్టింటికి పంపేస్తాడా?

లేక శ్రీరామచంద్రుడు సీతాదేవికి విధించినట్లు అగ్నిపరీక్ష అపర్ణకు కూడా విధిస్తాడా?

అని శవంలోని భేతాళుడులా, మన్ను ప్రశ్నించినా, ప్రశ్నించకపోయినా, పై ప్రశ్నలకు సమాధానం చెప్పడం రచయిత్రిగా నా బాధ్యత.

మొదటి అనుమానం — లేక ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు రెండవ ప్రశ్నకు జవాబు చెబుతాను.

వినండి.

అపర్ణకూ, రాజేష్‌కూ సంఘర్షణ జరుగుతూన్న సమయంలో సారథి రంగ ప్రవేశం చెయ్యక పోవడానికి రెండు కారణాలు ఉన్నాయి.

ఒకటి — అతిథి దేవో భవ అన్నారు పెద్దలు.

రాజేష్ దుర్మార్గుడే కావచ్చు.

కాని, సారథికి అతిథి.

అతిథిని అవమానించడం సారథికి ఇష్టం లేదు.

అదీ కాక ఒకటి రెండు రోజుల్లో రాజేష్ ఈ దేశాన్నే విడిచి పెట్టి పోతున్నాడు మళ్ళీ ఈ దేశానికి రావచ్చు. రాకపోనూవచ్చు.

అటువంటి వ్యక్తితో విరోధం తెచ్చుకోవడం సారథికి ఇష్టం లేదు.

పోనీ — సారథి రాజేష్‌ను డిష్యూండిష్యూం అని కొట్టి, అవమానించాడే అనుకుందాం.

తద్వారా సారథికి ఒనగూడే లాభం ఏమిటి?

ఇక రెండవది.

అపర్ణ, రాజేష్ ఘర్షణ పడుతున్న సమయంలో సారథి రంగ ప్రవేశం చేసినట్లయితే —

తను తప్పు చేసినా, చెయ్యకపోయినా రాజేష్ తన శీలాన్ని గురించి చెడుగా మాట్లాడుతున్న సమయంలో తన భర్త ప్రవేశించి అన్నీ విన్నాడనే భావన బలంగా అపర్ణ మనసులో నాటుకు పోతుంది.

సారథికి ఏవేవో చెప్పి తను 'నిం ' పి'నని రుజావు చెయ్యడానికి ప్రయత్నిస్తుంది.

ఆమె అలా ప్రయత్నించడమూ, సారథి ఆమెను ఓదార్చడమూ ఇవన్నీ లేనిపోని కాంప్లికేషన్స్!

అందుకే ఆ సమయంలో సారథి రంగప్రవేశం చెయ్యలేదు.

ఇకపోతే —

మొదటి ప్రశ్నకు జవాబు ఇప్పుడు చెబుతాను వినండి.

అపర్ణ తన భర్తతో ఇప్పటి వరకూ హాయిగానే కాపురం చేసుకుంటున్నది. ఎటువంటి కలతలూ. అపార్థాలూ లేకుండానే.

అటువంటి అపర్ణను—

"నీవు చెడిపోయావు. నీకు ఇంతకుముందే ఒకతనితో అక్రమ సంబంధం ఉంది. ఆ సంబంధం గురించి నీ భర్తకు చెబుతాను. తద్వారా నీ కాపురం చెడిపోతుంది. నీవు వీధిన పడతావు. అలా చెప్పకుండా ఉండాలంటె నీవు నాకు లొంగిపో. నా కోరిక తీర్చు."—

అని రాజేష్ బెదిరించినప్పుడు కూడా—

అపర్ణ భయపడక ఆఖరికి తన సంసార సుఖాలనూ, త న్నెంతగానో అభిమానించి ఆదరించే భర్తనూ వదులుకోవడానికి సాహసించిందే కాని —

తను రాజేష్‌కు లొంగిపోలేదు.

మరి అటువంటి అపర్ణ, తన శీలమే ప్రధానమని భావించిన అపర్ణకు ఒక పురుషుడితో అక్రమ సంబంధం ఉందని రాజేష్ ఢంకా భజాయించి చెబుతున్నా అది నమ్మదగిన విషయం కాదు.

కాబట్టి అపర్ణ శీలం పోని ఆడదాని క్రిందే లెక్క.

ఇకపోతే —

మూడవ ప్రశ్నకు జవాబు.

సారథి ఉన్నతంగా ఆలోచించేవాడు

విశాల భావాలు కలవాడు.

కాబట్టి పై విషయాలన్నీ కూలంకషంగా చర్చించుకొని ఒక నిర్ణయానికి వచ్చాడు.

తన భార్య నిరపరాధి.

ఆమె మీది మోజుతో రాజేష్ సృష్టించినది కేవలం కట్టు కథ మాత్రమే. అది ఏంతమాత్రమూ నమ్మదగినది కాదు,

కాబట్టి తనెందుకు తన భార్యను అనుమానించాలి? అవమానించాలి?

అందుకే— డియర్ రీడర్స్!

ఇంతకథ జరిగినా, ఇంత గ్రంథం నడిచినా—

సారథి, అపర్ణ హాయిగా కాపురం చేసుకుంటూ చిలకాగోరింకల్లా జీవితం గడుపుతున్నారనేది పచ్చి నిజం!

ఇక పూరి —

ఈ కథ కంచికి, మనం మరో పేజీకి. *